18వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

మంగళవారం 25 మార్చి 2025 పేజీలు : 12

## ప్రజావాణికి యాభై ఆరు ఫిర్యాదులు

▶▶ వెంటనే పరిష్కరించాలన్న కలెక్టర్ ▶▶ సబంధిత శాఖల అధికారులకు ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 25) : ప్రజా సమస్యల పరిష్కార వేధిక ప్రజావాణి సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. నేరుగా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు అందాయి. మిగతా 2లో

# తాగునీటి కటకట




▶▶ 5 నెలలుగా మిషన్‌భగీరథ నీరు అరకొర

▶▶ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే వారు లేరు

▶▶ ప్రైవేట్ ట్యాంకర్లే దిక్కంటున్న గ్రామ ప్రజలు

▶▶ నీటీ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల మొర

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 24): వేసవి రాకముందే గ్రామాలలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో సరఫరా కాకపోవడంతో గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. కందుకూరు మండలం బేగంపేట్ గ్రామంలో గత 5 నెలలుగా మిషన్ భగీరథ నీరు అరకొర సరఫరాతో గ్రామ ప్రజలు ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. మిగతా 2లో



## ప్రజావాణికి పోటెత్తిన ప్రజలు

- ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

- కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం - ప్రజావాణికి 116 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 24):ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 116 ఫిర్యాదులు అందజేశారు.వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయి.మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు.ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగతా 3లో

## అర్జీలను గౌరవంగా స్వీకరించాలి

- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు - మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 99 ఫిర్యాదులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మార్చి 24): ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైనా అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారులతో గౌరవంగా వ్యవహరించాలనీ, వారి అర్జీలను నిరాకరణ లేకుండా స్వీకరించాలనీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం జిల్లా అధికారులకు సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలపై సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి మొత్తం 99 ఫిర్యాదులు స్వీకరించారు. మిగతా 3లో


# ప్రారంభం చేశారు.. వదిలేసారు..

▶▶ తాళం తీయరు.. అద్దెకి ఇవ్వరు.. ▶▶ అధికారులు పట్టించుకునే దెప్పుడో.. అద్దెకిచ్చుడెప్పుడో..

▶▶ లక్షల నిధులు వృధా... ▶▶ నిరుపయోగంగా మారుతున్న షాపింగ్ కాంప్లెక్స్

▶▶ అద్దె కోసం ఎదురుచూస్తున్న ప్రజలు ▶▶ పాలకులు పట్టించుకుని అద్దెకు ఇవ్వాలని పలువురు వినతి






పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 24 ):మండల పరిషత్ కార్యాలయంకు ఆర్థిక వనరులు సమకుర్చు కునేందుకు లక్షల రుపాయల నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ దుఖానాలు నిరుపయోగంగా మారుతున్నాయి. పలువురు నిరుద్యోగులు ఉపాధి కల్పన కోసం సుమారు రూ. 20లక్షల జడ్పీ నిధులతో మండల పరిషత్ ఆవరణలో అప్పట్లో జడ్పీ నిధులతో షాఫింగ్ కాంప్లెక్స్ నిర్మించారు.డిసెంబర్ 2021లో అర్భాటంగా ప్రారంభోత్సవం చేశారు.కాని మండల అధికారులు అటు అద్దెకు ఇవ్వకుండా, మిగతా 3లో

# తాగునీటి కటకట

**మొదటిపేజీ తరువాయి...** గ్రామ పంచాయతీ బోరు మోటర్లు ఉన్న పంటపొలాలకు లీజుకు ఇచ్చారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ పారెస్ట్‌లోని నర్సరీ మొక్కలకు అందిస్తున్నారని, వెయ్యి రూపాయలకు ఒక ట్యాంకర్‌తో ఇళ్లలో నీరు పోసుకుంటున్నామని,పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శిని అడగగా మిషన్ భగీరథ ద్వారా నీరు రావడం లేదని వివరణ ఇచ్చారణ పేర్కొన్నారు.ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, డీఈల దృష్టికి నీటి సమస్యను తీసుకెళ్ళామని అయిన తాగునీటి సమస్య తీరలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి పూర్తిగా రాకముందే మా గ్రామానికి నీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజావాణికి యాభై ఆరు ఫిర్యాదులు

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 24వ తేదీనాటి ప్రజావాణికి రెవెన్యూ శాఖకు సంబంధించి 25, ఇతర శాఖలకు సంబంధించిన 31 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలు ముగిసిన అనంతరం హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే పిల్లలను జాగ్రత్తగా వారి ఇండ్లకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని హౌసింగ్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌కు సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో తాగునీటి కొరత ఏర్పడకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారికి, మున్సిపల్ కమిషనర్లకు, మిషన్ భగీరథ అధికారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

★ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహ్మద్ బురాన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో విష్ణువర్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుండి వృద్దుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, చీదేడ్ మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల చంద్రయ్య, మార సురేష్, ఎన్నుదుల సురేష్, ఇమ్రాన్, అజీమ్ గఫార్, ఇర్ఫాన్, పాండాల శ్రీనివాస్,దూసరి రాజు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సబ్బులుగా ఎన్నికైన అడ్వకేట్ కందూరి మనోహర్ రెడ్డినీ సన్మానించి నా పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి. 24): మండల పరిధిలోని పెద్ద ఎలికిచేర్ల గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు కందురి మనోహర్ రెడ్డి నీ సోమవారము నాడు ఆయన స్వగృహం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్బులు పాల మురు విష్ణు వర్ధన్ రెడ్డి లు కలసి శాలువాతో సన్మానించారు. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ నియోజక వర్గం నుండి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సబ్బులు గా ఎన్నికైన అడ్వకేట్ కందురీ మనోహర్ రెడ్డి ఇప్పటి నుండి నాయకులను, కార్యకర్తలను సంన్వయము చేసి బూతు స్థాయిలో పార్టీని పటిష్ట తకు ఎంతొ కృషిచేయాలని విష్ణు వర్ధన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు లు మోహన్ సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కమ్మరి భూపాల చారి, ఇష్నతి శ్రీనివాస్, కొందూర్గ్ మండల బిజెపి అధ్యకషుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి,. సుధాకర్ అప్పు,. కుడుముల బాల్ రాజు,. పులిందర్ రెడ్డి, రంగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా మారిన మాజీ సర్పంచ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 24) ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ ఆపద్బాంధవుడిగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం మారారని గ్రామస్తులు కొనియాడారు. గ్రామానికి చెందిన కొమ్ము రాములయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం గ్రామస్తుల ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ గ్రామంలోని ప్రతి పేద ఆడపడుచు వివాహానికి వ్యక్తి గత కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తూ ఆదుకుంటున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, నాయకులు నరసింహ, వెంకటయ్య, గోపి పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ ..పార్లమెంట్ ముట్టడికి తరలిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 24): ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌భాను ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నిర్వహించతలపెట్టిన యువత చేతులకు సంకెళ్ళు కాదు ఉద్యోగాలివ్వాలని ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి సోమవారం తెలంగాణ, ఆ ంధ్రప్రదేశ్ రాష్టాలకు చెందిన అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తరలివెళ్ళినట్లు యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి నేతృత్వంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలివెళ్ళడం జరిగిందని ఆయన వివరించారు.

## గాజుల గూడెంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 24) సిపిఐ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్న అన్నారు. సోమవారం రోజున సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శంకరపల్లి మండలంలోని గాజులగూడ గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు ఎప్పుడు పేదల అభ్యున్నతి కోసమే నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం గ్రామస్థాయిలో కూడా పోరాటం చేస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. చెవిలో మండల కేంద్రంలో సర్వేనెంబర్ 75లో గత రెండు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని ఉన్నవారికి తక్షణమే న్యాయం చేయాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు పేద ప్రజలకు ఇళ్లస్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యదర్శి ప్రభులింగం, ఏఐటిసి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల కార్యదర్శి సుధీర్, గ్రామ శాఖ కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్గా... బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24): అనునిత్యం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి నమ్మకం ఉంచి ఏఐసీసీ తరుణ్ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు పలువురు నేతలకు బి. రాఘవేందర్ రెడ్డి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతన్నికి కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ అవకాశం కల్పించిన ఏఐసీసీ విచారి విభాగ్ చైర్ పర్సన్ ఎంపీ గిరిజ వ్యస వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటూ పై అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని బొయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 24)ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం కాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మండిపడ్డారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమం వెళ్లకుండా సోమవారం చేవెళ్లలో ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు రూ.18వేలు ఫిక్స్ వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికల అనంతరం హామీని తుంగలో తొక్కి గాలికొదిలేశారని విమర్శించారు. పోలీస్ అరెస్టుల నిర్బందాలతో ఉద్యమాలను ఆపలేరని, అరెస్టులు చేస్తే ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడతాయన్నారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పావని, చేవెళ్ల సబ్ సెంటర్ అధ్యక్షురాలు మంజుల, సైదమ్మ, కవిత, అలివేలు, లావణ్య తదితరులు ఉన్నారు.

# ప్రారంభం చేశారు.. వదిలేసారు..

*మొదటిపేజీ తరువాయి...* ఇటు వేళం వేయకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. గత నెల రోజుల క్రితం మండల అధికారులు వేళం వేసి కొంత మంది నిరుపేదలకు కేటాయించడంతో కొంత మంది రాజకీయ నాయకుల వత్తిడితో మళ్లీ అధికారులు వేళంను రద్దు చేశారు. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ దిన దిన పశువుల కొట్టంగా మారుతుంది. ప్రారంభోత్సవం చేసి ఏడాది దాటిన వాటిని వినియోగంలోని తీసుకరావడంతో అటు అధికారులు, ఇటు పాలకులు విఫలం అయ్యారన్న ఆరోపనలు వస్తున్నాయి. లక్షల రుపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన షటర్లు దిన దిన నిరుపయోగంగా మారుతున్నాయి.దీంతో పశువల ఆసుపత్రికి తీసుకోచ్చిన మూగ జీవులను అక్కడ కట్టేస్తున్నారు.కనీసం అద్దెకు ఇస్తే నెలకు సుమారు రూ.10వేల వరకు ప్రభుత్వానికి ఆదాయం సమకురడంతో పాటు పలువురికి ఉపాధి కలుగుతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

**★దుఖాణాల కోసం ఎదురు చూస్తున్న యువత ...**

పాలకులు ... అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం నాటి నుండి మండలంలో యువకులు ఉపాధి కోసం ఎదురుచుస్తున్నారు.నేడు, మాపు అంటు అధికారులు కాలయాపన చేస్తున్నారు.గతంలో రాజకీయ నాయకుల వత్తిడి సమయంలో షాపింగ్ కాంప్లెక్స్ దుఖానాలు పంపిణి చేయకున్నా.నేడు అధికారుల చేతుల్లో ఉన్నా ఎందుకు పంపిణి చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.గత నెల రోజుల క్రితం మండల అధికారులు దుఖాణాలు పంపిణి చేస్తున్నామని చెప్పి అకస్మాత్తుగా మళ్లీ రద్దు చేయడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

పేద వారికి ఉపాధి వచ్చె షటర్‌లపై కూడ రాజకీయం చేయడం ఎంత వరకు న్యాయ మని పలువురు అంటున్నారు.ఐదు షటర్లు ఉండటంతో పలువురు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.

**★ధరణి రాకతో దుకాణాలకు డిమాండ్ ...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ధరణి ఏర్పాటు చేయడం , ఇక్కడనే భూముల రిజిస్టేషన్‌లు చేయడంతో కొంత మంది ఉపాధి కలుగుతుందని కొంత కాలం నుండి దుఖాణాల కోసం పోటి పడుతున్నారు. ప్రస్తుతం కొంత మంది డబ్బాలు వేసుకోని ఉపాధి పోందుతున్నారు. కనీసం దుఖాణాలు త్వరలో పంపిణి చేస్తే మరి కొంత మందికి ఉపాధి కలుగుతుందని యువత ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి త్వరలో మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ దుఖాణాలు అందచేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**★గత ప్రభుత్వంలో ప్రారంభోత్సవం...సంధీప్‌కుమార్, బీజేపీ నాయకుడు మంబాపూర్**

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సుమారు రూ.20క్షలకు పైగా నిధులు ఖర్చు పెట్టి నిర్మించారు. సుమారు .ఏడాది దాటిన నేటికి పంపణి జరుగటం లేదు. ఇంతకు ఎవరికి చెప్పాలో... ఎవరికి అడుగాల్లో అర్థం కావడం లేదు. దీంతో దుఖాణాలు దిన దిన నిరుపయోగంగా మారుతున్నాయి. త్వరల్లో పంపిణి చేస్తే అటు ప్రభుత్వానికి ఆదాయం సమకురటంతో పాటు పలువురికి ఉపాధి కలుగుతుంది.

**త్వరలో పంపిణి చేయాలి**
**: ధన్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అడ్కిచెర్ల**



లక్షల రుపాయల నిధులతో నిర్మించి, అర్భాటంగా ప్రారంభోత్సం చేసిన మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్( షటర్లు) సమయానికి పంపిణి చేయక పోతే అవి నిరుపయోగంగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రారంభం చేసి ఏడాది గడిచింది.ఈ విషయాన్ని పలు మార్లు మండల అధికారులకు పిర్యాదు చేసిన లాభం లేకుండా పోతుంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పంపిణి చేయాలి.

**త్వరలో పంపిణి చేయాలి**
**: ధన్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అడ్కిచెర్ల**




లక్షల రుపాయల నిధులతో నిర్మించి, అర్భాటంగా ప్రారంభోత్సం చేసిన మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్( షటర్లు) సమయానికి పంపిణి చేయక పోతే అవి నిరుపయోగంగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రారంభం చేసి ఏడాది గడిచింది.ఈ విషయాన్ని పలు మార్లు మండల అధికారులకు పిర్యాదు చేసిన లాభం లేకుండా పోతుంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పంపిణి చేయాలి.

# గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాడుకుందాం

**● కొమ్మిడి మహిపాల్ రెడ్డి ● ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలను తిప్పికొట్టాలి ● ప్రజా వాణిలో ఫిర్యాదు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 24): ఘట్కేసర్ మున్సిపాలిటీలోని ప్రజల ఆరాధ్య దైవం గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాడాల్సిన అవసరం ఉందని నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి అన్నారు. ఆలయ ప్రాంగణంలోని సింగరాయి గుండ్లలను కొందరు (కాకతీయ బిల్డర్స్) తొలగించారని ఆరోపిస్తూ, ఈ విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మరియు తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ఆలయ ప్రాంగణంలో ఉన్న గుండ్లను తొలగించడం వల్ల భారీ పేలుళ్లు జరిగే అవకాశం ఉండడంతో భక్తులకు రాత్రింబవలు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. ఇవి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు. అంతేగాక, ఆలయ పరిసర భూమిని ఆక్రమించేందుకు చుట్టుపక్కల కొందరు ప్రయత్నిస్తున్నారు" అని తెలిపారు. ఆలయ భూమిని పరిరక్షించేందుకు, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు కొన్నే మాధవి, మమత శర్మ, నాయకులు గార్లపాటి భాను ప్రకాష్ రెడ్డి, యువ మోర్చా నాయకులు అనిల్ గౌడ్, పవన్ సింగ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వాణిలో పిర్యాదు చేస్తున్న దృశ్యం

# పది పరీక్షలు ప్రశాతంగా కొనసాగుతున్నాయ్...

**● సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 24): తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్ 10వ తరగతి పరిక్ష కేంద్రాన్ని తనికి చేశారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు సరైన వసతులు ఉన్నాయని అక్కడి అధికారులకు అడిగి తెలుసుకున్నారు.మండలంలో ఎన్ని పరీక్ష కేంద్రాలు ఉన్నాయి... ఎంత మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు... ఎంత మంది గైరాజర్ అయ్యారని సంబందిత అధికారులను అడుగగా మూడవ రోజు ఇంగ్లీష్ పరీక్షకు 532 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా, ఏడుగురు గైరాజర్ కాగ, 525 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తాండూరు సబ్ డివిజన్‌లో ఏలాంటి మాస్ కాఫీయింగ్ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. మాస్ కాఫీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి జిల్లా కావడంతో పదో తరగతి పరీక్షలకు సంబందించి చిన్న పాటి పొరపాటుకు తావులేకుండా చుస్తున్నామని చెప్పారు. ఈ నెల 25న జరుగు గణీతం పరీక్షను విద్యార్థులు భయందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. ఆయనతో పాటు పెద్దేముల్ ఆర్ఐ సైమాన్ ఉన్నారు.



పెద్దేముల్ మండల మంబాపూర్ పరీక్ష కేంద్రంను పరిశీలించిన సబ్‌కలెక్టర్ ఉమా శంకర్.

# ప్రజావాణికి పోటెత్తిన ప్రజలు

*మొదటిపేజీ తరువాయి...*



ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ప్రజలు.

భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్( రెవెన్యూ), ఎం.సుధీర్(స్థానిక సంస్థలు),వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,వివిధ సెక్షన్‌ల సూపరిండెంట్‌లు,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను గౌరవంగా స్వీకరించాలి

*మొదటిపేజీ తరువాయి...*

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కలెక్టరేట్ ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారు లు జాప్యం లేకుండా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ గౌతం పోట్రూ

# మండల చలివేంద్రంలో రాగి జావా పంపిణీ




యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 24): మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పేరి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం అయన కుమారుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రతి సోమవారం వివిధ గ్రామల నుంచి మండలం కేంద్రంలో కూరగాయల మార్కెట్ కు ప్రజలు పెద్ద తరలివస్తారు,వేసవిలో పెరిగిన ఎండల తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి, అధ్యక్షులు అశోక్ నాయి ,ఉపాధ్యక్షులు శేఖర్ యాదప్ప, గడ్డం బస్వరాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు




యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 24): మండలం పరిధిలోని కొకట్ గ్రామంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రం యాలాల ఎంపీవో గాలి యాదయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రం దాహం తీర్చుకోవడానికి ఎంతగానో దోహదం పడుతుందని తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి తాము ఏర్పాటు చేసిన చలివేంద్రంలో అందు బాటులో ఉంటుందని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ చలివేంద్రం ప్రజలకు సేవలను అందిస్తుందని కొకట్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తెలిపారు.

# మీర్‌పేట్ ఇంటి పన్నుల తగ్గింపు ఎందరికి చెప్పినా ప్రయోజనం లేదు...?

▶▶ ఇంటి పన్ను పెంపు విషయమై కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లకు వినిత్లీ

▶▶ అన్ని కాలనీవాసులుఈనెల 27న ఎంఎంసి ముందు రిలే నిరాహార దీక్షకు పిలుపు... బిజెపి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24):మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ నేతృత్వంలో మీర్పేట్ కార్పొరేషన్లో నున్న ఇంటి పన్నులు పెంపును తగ్గింపు కొరకు ఎందరిని అడిగిన ప్రయోజనం లేదని ఈనెల 27న రీలే నిరాహార దీక్షకు పలు కాలనీవాసులకు బిజెపి పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్నులపై గతంలో మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లాకి భారతీయ జనతా పార్టీ తరఫున వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఎటువంటి స్పందన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ తరఫున పన్ను తగ్గించాలని కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మాజీ ప్రతినిధులు సీనియర్ నాయకులు రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులతో కలిసి సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 27వ తేదీ గురువారం మీర్పేట్ మున్సిపల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేసేందుకు భారతీయ జనతా పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ... ఇట్టి కార్యక్రమానికి మీర్పేట్ కార్పొరేషన్లో ఉండే అన్ని కాలనీలా అసోసియేషన్ సభ్యులు ప్రజలందరూ ఈ రిలే నిరాహార దీక్షలో పాలుపంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మోడల బాలకృష్ణ, ఏ.భీమరాజు, కీసర కృష్ణారెడ్డి, గౌరీ శంకర్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, కిషోర్, ప్రవీణ్, అమర్నాథరెడ్డి, గాజుల మధు, లతశ్రీ, రజిని, కాసోజు అర్పిత, గడ్డం జగన్, జె డి కుమార్, నాగరాజు, శ్యాంసుందర్, తిరుపతిరెడ్డి, సత్తయ్య, విక్కీ సాగర్, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున్, రవి, వెంకటేష్, కృష్ణ, గోలి శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రంగారెడ్డి సుధాకర్, జగన్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, ప్రమోద్, కార్తీక్ సాగర్, మనీష్, కోట్ల గోపాల్, సంపట్ల అనిల్, అశోక్, బీజేపీ రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: షర్ఫుద్దీన్ హమేద్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 24):ప్రజా సంక్షేమాన్ని విస్మరించి గారెడి మాటలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వస్తుందని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలైనా అసెంబ్లీ ఎన్నికల హామీలను నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు. కరెంటు, నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. వేసవిలో సమయపాలన లేని కరెంటు కోతలు ఉన్నాయని, చిన్నపాటి వర్షానికి గంటల తరబడి కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేస్తారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ముస్లింలకు రంజాన్ ముబారక్ కానుకగా, బట్టలు, ఇఫ్తార్ విందులు ఇచ్చేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ముస్లింల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలలో ముస్లింలకు స్థానం కల్పించకుండా మోసం చేసిందన్నారు. మైనార్టీలకు అన్యాయం జరిగిందని ఆ పార్టీ నాయకులు గాంధీభవన్ వద్ద ధర్నాలు చేస్తున్నారని అన్నారు. మంత్రివర్గంలో మైనార్టీలకు చోటు కల్పించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మైనార్టీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఏ పాటితో తేలిపోయిందని, గత ఏడాది మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్లో 25% నిధులు కూడా విడుదల చేయకుండా మోసం చేసిందని అన్నారు. తాజ బడ్జెట్లో కూడా మైనార్టీలకు కేటాయించిన నిధులు అంకెల గారడీయేనని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో మైనార్టీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూల్స్ నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు.



# ఈ నెల 28న మండలానికి ఎమ్మెల్యే రాక

★ పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగే వెంకటేష్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : ఈ నెల 28న మండలంలోని ఆరుట్ల గ్రామానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రానున్నట్లు పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగే వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఆరుట్ల గ్రామంలోని కూరగాయల మార్కెట్‌కు శంకుస్థాపన చేయనున్న స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరుట్ల గ్రామంలో ఉన్న సహకార స్థలంలో రైతుల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో కూరగాయల మార్కెట్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ముఖ్యఅతిథులగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ , వివిధ మండలాల సహకార సంఘం చైర్మెన్లు , జిల్లా అధికారులు తదితరులు హాజరవుతారని, కావునా మండలంలోని రైతులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలందరూ హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అద్యక్షులు కావలి బుగ్గరాములు , నాయకులు మాదగోని జంగయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇళ్ల పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 24)ః చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 75వ సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న గుడిసేవాసులకు పట్టాలు ఇప్పించాలని సోమవారం సీపీఐ నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిలో గత రెండేళ్లుగా ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని, మంచినీటి, కరెంట్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి వారికి ఇండ్ల పట్టాలు వెంటనే ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు ఎండీ మక్బుల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు ఉన్నారు.

# స్థానిక సమస్యలపై పోరాటం...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 24)ః బిఆర్ఎస్ నాయకులు మణికొండ మున్సిపల్‌లోని గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు. దీనిలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని సోమవారం అంజలిగార్డెన్ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ల్యాంకోహిల్స్ నుండి ఎగుడు దిగుడు రహదారులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేడియల్ రోడ్డు అసంపూర్తిగా ఉన్న కార ణంగా ప్రధాన రహదారిగా మారడంతో ట్రాఫిక్ సమస్య జాస్తిగా ఉండి ప్రమాదాలకు తావిస్తున్నదని అందువలన స్పీడ్ బ్రేకర్ అవసరం ఎంతైనా ఉందని మొరపెట్టుకున్నారు. త్రాగడానికి మంచినీరు వేళా పాళ లేకుండా ఇష్టానుసారంగా ఆరగంట నుండి 45 నిమిషాలు మాత్రమే రావడం వలన నీటి ఎద్దడితో ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. స్థానిక వీధి కుక్కల వలన పిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కుక్కల బెడద నుండి కాపాడాలని కొరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, కిరణ్ యాలల, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మార్చి 24) ఃమత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకంగా నిలుస్తాయన్నారు. హిందు, ముస్లిం సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందులని అన్నారు. ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, నాయకులు వసంతం, బల్వంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, మంగలి యాదగిరి, మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఖదర్, బాసిద్, ఖాజపాషా, మోసిన్, జాఫర్, తాజోద్దిన్, గాయజ్ తదితరులు ఉన్నారు.

# మంద కృష్ణమాదిగతో ఎబిసిడి వర్గీకరణ సాధంచాం : బక్కని రవి మాదిగ



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (మార్చి 24 ) ః గత ముప్పై సంవత్సరాలుగా ఎస్సీ వర్గరణ కోసం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక నాయకులు మంద కృష్ణ మాదిగ చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పిఎస్ ఇంచార్జి బక్కని రవి మాదిగ కోనియాడారు. సోమవారం మండ లంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పిఎస్ నాయకులు ఇటివల ఎస్సీ వర్గీకరణ ఎబిసిడి సాధించిన సందర్భంగా స్థానిక నాయకుడైన బక్కని రవిమాదిగను గ్రామస్థులో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...అనేక సంవత్సరాలుగా ఎబిసిడి వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం సాగించామని నేడు మంద కృష్ణమాదిగ పోరాటం వల్లె సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బక్కని ఆశోక్, బక్కని రాజు, సిద్దులు, అచ్చి, సుమన్, శ్రీశైలం, నాగేందర్, బన్ని, అరవింద్, చిన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి

**● తోటకూర వజ్రేష్ యాదవ్ ● ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ**



విజయోత్సవ ర్యాలీ పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ శ్రేణులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి24):ఉమ్మడి శామీర్ పేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.తూము కుంట మున్సిపాలిటీ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి దొంగల మైసమ్మ చౌరస్తా వరకు ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై, అంబేద్కర్ విగ్రహం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావడం కాంగ్రెస్ పరిపాలనలో సాధ్యమైంది, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు గడ్డం రమేష్, బండి జగన్నాథం మాజీ సర్పంచ్ లు ఎద్దు నాగేష్, కంఠం కృష్ణారెడ్డి, దోసకాయల వెంకటేష్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మచ్చదన్ రెడ్డి, నాయకులు తుంకి రమేష్, టి ఆర్ రవీందర్ గౌడ్, వంగ లక్ష్మారెడ్డి, కటికల గోపి, బండి శ్రీకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షం..ఈదురుగాలుల భీభత్సం



హైదరాబాద్-బీజాపూర్ హైవేలో ఈదురుగాలులకు కూలిపోయిన సూచిక బోర్డు

కొడంగల్, మార్చి 24 (మేజర్ న్యూస్): వేసవి ఎండలు భగ్గుమంటున్న తరుణంలో అకాల వర్షం, ఈదురుగాలులు భీభత్సం సృష్టించాయి. సోమవారం సాయంత్రం కొడంగల్‌లో ఒక్కసారిగా అకాల వడగళ్ల వర్షంతో పాటు ఈదురుగాలులు వీచాయి. హైదరాబాద్-బీజాపూర్ 163వ జాతీయ రహదారిలో సూచిక (హోర్డింగ్) బోర్డు కూలిపోయింది. రోడ్డుపై అడ్డంగా పడటంతో హైదరాబాద్, బీజాపూర్, తాండూర్, గుల్బర్గ, మహబూబ్‌నగర్ వైపు వెళ్లే వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు గంట పాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై జీవీ.సత్యనారాయణ పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకొని క్రేన్ సహాయంతో రోడ్డుపై పడిపోయిన సూచిక బోర్డును తొలగించారు. అదే విధంగా కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు ఈదురుగాలులకు కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీ ఈదురుగాలులకు చెట్లు విరిగిపోయాయి. అకాల వర్షం, ఈదురు గాలులకు చెట్లు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. గత కొన్ని రోజులుగా వేసవి ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు సోమవారం కురిసిన ఓ మోస్తారు వర్షంతో వాతావరణం చల్లబడటంతో ఉపశమనం పొందారు.



రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు

# పకడ్బందిగా పది పరీక్షలు : ఎంఈఓ నర్సింగ్‌రావు

**● ఏడుగురు గైరాజర్...**



పెద్దేముల్‌లో పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు మధ్య తనిఖీలు చేస్తున్న ఉపాధ్యాయులు.



విద్యార్థుల వద్ద చిట్టీలు తనికి చేస్తున్న టీచర్‌లు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 24):పెద్దేముల్ మండలంలో పది పరీక్షలు పకడ్బందిగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు ఇంగ్లీష్ పరీక్షకు ఏడుగురు విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు సోమవారం తెలియచేశారు. ఉదయం 9,05 నిమిశాల తరువాత తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు. మైడవ రోజు ఇంగ్లీష్ పరీక్షకు 532 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఏడుగురు గైరాజర్ కాగ, 525 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు.పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలల్లో నలుగురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఒక్కరు, మంబాపూర్ ఉన్నత పాఠశాలల్లో ఇద్దరు గైరాజర్ అయ్యారని తెలియచేశారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని, చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచ దం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, ఏ ఎస్ఐ బక్కన్న తెలియచేశారు. పరీక్షకు వచ్చిన విద్యార్థులకు ఎవరు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని పలువురు అధికారులు విద్యార్థులకు ధైర్యం కల్పించాడు. పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్, ఎంఈఓ నర్సింగఔావు, ఇన్‌చార్జీ డీయల్‌పీఓ రతన్‌సింగ్‌లు పరీశలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు... ఎంత మంది గైరాజర్ అయ్యారని ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు అడిగి తెలసుకున్నారు. మొత్తం 532 మందికి ఏడుగురు గైరాజర్ అయినట్లు ఎంఈఓ నర్సింగ్‌రావు తెలియచేశారు. పదో తరగతి పరీక్షలు సీసీ కెమెరాల ఆదీనంలో కొనసాగినట్లు అధికారులు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు వైద్య సేవలు కూడ అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు.

# ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి...

**● కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 24)ః
ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ తండాలో నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్, మరియమ్మ గుడి ఆలయ నిర్మాణానికి తండాకు చెందిన రమేష్, రవి రూ.42 వెలు విరాళం అందించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగే ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తండావాసులు రమేష్, భరత్, వాసురామ్, రవి, బాలు, హన్యా, తూక్య, పాండు, వెంకటేష్, లక్ష్మణ్ ఉన్నారు.



## రేపు డిటిసిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలకు వేలం పాట...


**● ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి 24)ఃరేపు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి) లో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.పోలీస్ స్టేషన్ల పరిధిలలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి డిటిసిలో డాంప్ చేయడం జరిగిందని, ఇట్టి వాహనాలను ఈ నెల 26వ తేదీన(రేపు) జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డిటిసి) బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు తనకు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ (పెస్‌బుక్,వాట్స్‌ఫ్,ఎక్స్) మీడియాలో కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు.

## 31లోగా బంగారు రుణాలు చెల్లించాలి

**● ఏప్రిల్ 1తరువాత కట్టని రైతుల జాబితాను జిల్లా బ్యాంకుకు అప్పగింత ● తదుపరి బంగారు వేళం ● కనీసం వడ్డీలు కట్టి రినివల్ చేసుకోవాలి ● తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ రాజమౌళి**



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 24 ):
పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2020 నుండి 2025 సంవత్సరం వరకు బంగారం పై రుణాలు తీసుకోని తిరిగి చెల్లించని రైతులు ఈ నెల 31 వరకు రుణాలు చెల్లించాలని, లేదా ఎప్రిల్ తరువాత అట్టి బంగారంను సంఘం సభ్యులు తీర్మాణించి జిల్లా బ్యాంకు వారికి అప్పగించి వేళం వేయటం జరుగుతుందని తట్టెపల్లి సీఈఓ రాజమౌళి సోవవారం తెలియచేశారు. 2020 నుండి 2025 సంవత్సరం వరకు బ్యాంకు ద్వార 172 మంది రైతులకు రూ.కోటి 30లక్షల రుణాలు చెల్లించడం జరిగింద ని , అందులో 62 మంది రైతులు వాయిద మిరిన సభ్యులు ఉన్నందున అట్టి రైతులు ఈ నెల 31 వరకు రుణాలు చెల్లించాలని, లేదా కనీసం వడ్డీలు చెల్లించి రినవల్ చేసుకోవాలని తెలియచేశారు. 31 వరకు చెల్లించని రైతుల జాభితాను ఎప్రిల్ 1 తరువాత సంఘ సభ్యుల తీర్మాణం మేరకు జిల్లా బ్యాంకుకు అప్పగించి అట్టి బంగారంను వేళం వేయటం జరుగుతుందన్నారు. తట్టెపల్లి బ్యాంకులో బంగారం రుణం తీసుకోని సకాలంలో చెల్లించిన రైతులకు వెంటనే రుణాలు అందచేయడం జరుగుతుందన్నారు.అంతేగాకుండా కొత్త రుణాలు ఇవ్వడానికి బ్యాంకు సిద్దంగా ఉందన్నారు. సంఘం అభివృద్ధి చెందాలంటే రైతులు తీసుకున్న పంట రుణాలు, బంగారు రుణాలు సకాలంలో చెల్లిస్తేనే బ్యాంకు అభివృద్ధి బాటల్లో కొనసాగటం జరుగుతుందన్నారు. ఇట్టి విషయాన్ని సంఘంలో రుణాలు తీసుకున్న ప్రతి రైతు గమనించి సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ఇప్పటి వరకే అట్టి రైతుల ఇండ్లకు బ్యాంకు సిబ్బంది వెళ్లి సమాచారం ఇవ్వడంతో పాటు నోటీసులు కూడ జారీ చేయడం జరుగుతుందన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు అవగాహన పెంచుకోవాలి

**● కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్**




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దేవి కిషన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 24)ఃక్షయ వ్యాధి నిర్మూలన పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీలో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట జ్వరం రావటం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, టీబి సూపర్వైజర్ గోపాల్, హెల్త్ విజిటర్ రాజు నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
25 మార్చి 2025

# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పైన అవగాహన ఉండే మాట్లాడుతున్నారా

## అప్పటి ఇంజనీర్లను అడిగి తెలుసుకోండి..




జిల్లేడు– చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( మార్చి. 24):. మండల పరిధిలోని లక్ష్మి దేవి పల్లి ప్రాజెక్ట్ గురించి కొందరు నాయకులు ప్రాజెక్ట్ పై సంపూర్ణ అవగాహన లేక మాట్లాడి నారని సోమవారం నాడు స్థానిక బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సయీద్ హఫీజ్ విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. అనంతరము మాజీ సర్పంచ్ ల సంఘము అధ్యక్షుడు మీది గడ్డ బాబూరావు మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఇక్కడ కట్టాలి ఎంతో ఎతూ ఉందిఅని మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ చేపెంతవరకు ఎవ్వరికీ తెలియదు అని ఆయన తెలిపారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కు నీళ్ళు రావాలంటే కృష్ణా నది నుండి ఎత్తి పోతల ద్వారా నీళ్ళు తీసుకు రావాలి అని కే సి ఆర్ తెలిపారని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద (6) రిజర్వాయర్లను కట్టాలని అన్ని అనుమతులు మంజూరు చేశారు. నార్లపూర్. ఎదుల. వట్టెం. కరివెన. ఉద్దండపూర్ లు రిజర్వాయర్లు 90. శాతము పనులు కంప్లీట్ అయాయాని మీది గడ్డ బాబూరావు అన్నారు. ఈ ఒక్క ప్రాజెక్టు మాత్రం అప్పటి పరిస్థితు లు దేశ వ్యాప్తంగా కరోనా వచ్చి నందుకు ఇక్కడ ప్రాజెక్టుకు 5. వేల కోట్లు మంజూరు చేశారు అని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు లకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అని నామకరణము చేసినారు అని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వము లో 5. రిజర్వాయర్లను పూర్తిగా చేశామని ఆయన అన్నారు. ప్రస్తుతము ఈ ఒక్క ప్రాజెక్టును కట్టండి ఆయన తెలిపారు. ఇక్కడ ఎవ్వరు ఏమి చేయలేదు అంటే ఊరుకునేది లేదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పదకంటీ వెంకటేశ్. సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్. కొండి యా దాయా. బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు ధీమా గణేశ్. మాజీ ఎం పి టి సి రాములు. ఇంద్రా నగర్ జబ్బార్. గొల్ల శ్రీను. హెూటల్ అజ్మెరి తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిలను కలిసిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 24) కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ యార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం ఇచ్చినందుకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. శంకర్పల్లి మార్కెట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయానికి సింగిల్ విండో మాజీ చైర్మన్ రూ. 2,22,222/–ల విరాళం

★విరాళదాత సింగిల్విండో మాజీ చైర్మన్ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



నందిగామ, మేజర్న్యూస్ (మార్చి 24): నందిగామ మండల కేంద్రం సమీపంలో నిర్మితమవుతున్న అయ్యప్పదేవాలయానికి చేగూర్ సింగిల్విండో మాజీ చైర్మన్, దేవాలయ కమిటీ సభ్యులు చేగుర్ మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య కుమారుడు మామిళ్ళ విఠల్ 2లక్షల 22వేల 222 రూపాయల విరాళం అందజేశారు. ఈమేరకు నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయాన్ని ఆయన సందర్శించి పునఃనిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం స్వామివారి ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతుగా 2,22,222 రూపాయల విరాళం ప్రకటించి విరాళంను ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిభావాలతోనే సమాజంలో శాంతి విరాజిల్లుతుందని, ప్రతి ఒక్కరు అయ్యప్ప దేవాలయ పునఃనిర్మాణంలో భాగస్థులు కావాలని కోరారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణానికి విరాళం అందజేసిన మామిళ్ళ విఠల్ను ఆలయకమిటి సభ్యులు, నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, నందిగామ సింగిల్విండో చైర్మన్ తోట రాజగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్రెడ్డి, లక్ష్మయ్య యాదవ్, చెక్కల ఎల్లయ్య, హరిజీవన్, బంటారం సుదర్శన్ గౌడ్, నవాబ్పేట్ శేఖర్ గౌడ్, నారాయణ గౌడ్, దేపల్లె కుమార్ స్వామి గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, మాజీ సర్పంచులు, నాయకులు జిల్లెల వెంకటరెడ్డి, జెట్ట కుమార్, బండి నీలమ్మ రాజు, రాజు నాయక్, జె.కె. నర్సింహ్మ, బుయ్యని మల్లేష్గౌడ్, నారాయణ గౌడ్, ఎద్దుల శ్రీకాంత్ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, కుమార్ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, సుధాకర్, లింగం, బండి బుచ్చయ్య, యాదగిరి, నాగేందర్, నర్సింహ్మ, నాగరాజు, శ్రీనివాస్, బండి రమేష్, నిరంజన్ గౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న సూర్య నారాయణమూర్తి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24):వైదిక బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నాదర్గుల్లోని కార్యాలయంలో ఆదివారం శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి చేతుల మీదగా ఆవిష్కరించారు. షష్ఠగ్రహ కూటమి కారణంగా ఏర్పడే సమస్యలను ఎదురుకోవడం కోసం వేద పారాయణం చేయాలని లలిత విష్ణు సహస్రనామ పారాయణాయలు చేయాలని ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ కె. సూర్యనారాయణ మూర్తి పిలుపునీచ్చారు. ఈ కార్యక్రమంలో మూర్తి శర్మ అనంతునీ జగన్నాథ శర్మ, ప్రభాకర్ శర్మ,రవి నారాయణమూర్తి శర్మ, ప్రకాశ శర్మ, వెంకటేశం తో పాటు కార్యవర్గ సభ్యులు పలువురు ఆధ్యాత్మికవేత్తలు గురువులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడ ఆశాలకు నిరాశే మిగిలింది

▶▶ గత పదేండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆశాలకు ఇచ్చిన హామిలు నెరవేర లేదు ▶▶ తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళజూసిన ఆశాల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం ▶▶ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశాకార్యకర్తలకు నెలకు రూ.18వేల కనీస వేతనం అమలుచేస్తామని హామిలిచ్చి.. నేడు పట్టించుకోకపోవడం సమంజసం కాదు : సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ పెంటయ్య




తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 24): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తమ ఇబ్బందులు తొలగిపోయి ఉద్యోగ భద్రత లభిస్తుందని ఆశించిన ఆశా కార్యకర్తలకు గడి చిన 11యేండ్ల కాలంగా పాలక ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా అనేక అగచాట్లు తప్పడం లేదని ిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ జె. పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకిచ్చిన హామిలను పదేండ్ల అధికారంలో పట్టించుకోకపోగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆశాల సమస్యలను పెడచెవిన పెట్టి, తమ సమస్యలను శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళజూసిన ఆశా కార్యకర్తలను మహిళలని చూడకుండ పోలీసులచే అక్రమంగా ముందస్తు అరెస్ట్లు చేయడం అప్రజాస్వామికమని ఆయన మండిపడ్డారు.ఆశాకార్యకర్తల సమస్యల పరిష్కారానికై సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు సోమవారం చేపట్టిన ఆశా కార్యకర్తల ఛలో హైద్రాబాద్కు కమీషనర్ కార్యాలయం ముందు ధర్నాకు తరలుతున్న తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్చేశారు. ఈ మేరకు తలకొండపల్లి పోలీస్స్టేషన్కు చేరుకున్న సిఐటియు ఆమనగల్లు డివిజన్ కన్వీనర్ పెంటయ్య పోలీసు అధికారులతో మాట్లాడిన అనంతరం ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చకనే మట్టిలో కలిసిపోగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు నెలకు 18వేల రూపాయల కనీస వేతనం అమలు చేస్తూ పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలను కల్పిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ నేడు ఇచ్చిన హామిని తుంగలో తొక్కి శాంతియుత నిరసన చేపట్టాలనుకున్న ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్చేయించడం దుర్మార్గమైన చర్య అని పెంటయ్య విమర్శించారు.ఆశాలకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కాకతప్పదని, ఆశాల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం జరిగేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు సాగిస్తుందని పెంటయ్య ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తల సంఘం తలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి శిరీష, గట్టుప్పలపల్లి పిహెచ్ఎస్ ప్రధాన కార్యదర్శి సుజాత, ఆశాకార్యకర్తలు నర్సమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

★ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్

★ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ




మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ నోముల గ్రామశాఖ అధ్యక్షుడు పల్లాటి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని నోముల గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పేదలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆహార భద్రతలో భాగంగా రేషన్ కార్డుదారులకు ఉగాది నుండి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కందకట్ల ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు దూసరి శ్రీనివాస్ గౌడ్, పల్లాటి భాస్కర్, మాజీ సర్పంచ్ వల్లూరి ముత్యమయ్య, మాజీ ఎంపిటిసి పల్లాటి జయానందం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, వల్లూరి కవిత, పల్లాటి శారదమ్మ, సీనియర్ నాయకులు పల్లాటి బాల్రాజ్, పాశం వెంకటేష్ గౌడ్, కందకట్ల జైపాల్ రెడ్డి, యంపల్ల తిరుమల్ రెడ్డి, పల్లాటి యాదయ్య, మంగళారం రాజు, మహేష్, పల్లాటి రవి, కసరమోని రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మాదరమోని హరీష్, ఉపాధ్యక్షులు పల్లాటి రమేష్, ఐతరాజు రాజు, ప్రధాన కార్యదర్శి పల్లాటి రమేష్, నల్ల భరత్, పల్లాటి శ్రీనివాస్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్పై ఆసక్తి చూపని ధరఖాస్తుదారులు

● వికారాబాద్ మున్సిపల్ వ్యాప్తంగా 4020 ధరఖాస్తులు ● రాయితీని సద్వినియోగం చేసుకుంది 500 మంది మాత్రమే... ● ఈ నెల 31వ తేదీ లోపు చివరి అవకాశం ● వికారాబాద్ మున్సిపల్‌లో ఇప్పటి వరకు 15 శాతానికి చేరని ఫీజ్ చెల్లింపులు


వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 24)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అక్రమ లేఅవుట్లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణకు ధరఖాస్తుదారులు ఫీజ్ చెల్లించేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఈ ప్రక్రియ మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండడంతో వికారాబాద్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఎల్ఆర్ఎస్పై విస్తృత ప్రచారం చేపడుతున్నారు. అయినా ధరఖాస్తులు ధారులు ఆసక్తి చూపడం లేనట్లు తెలుస్తుంది. వికారాబాద్ మున్సిపల్ వ్యాప్తంగా 4020 ధరఖాస్తులు రాగ అందులో కేవలం 500 మంది ధరఖాస్తుదారులు ఫీజ్ చెల్లించారు. ఇప్పటి వరకు కనీసం 15 శాతానికి కూడా చెల్లింపులు చేరలేదు.

**హెల్ప్ డెస్కులు ఏర్పాటు**

ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకునేందుకు మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా కలెక్టరేట్‌లో, సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటుచేశారు. ధరఖాస్తుదారులకు సందేహాల నివృత్తి చేసేందుకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. ఇంత ప్రయత్నం చేసినా ఎల్ఆర్ఎస్ ఫీజ్ చెల్లించడంతో ధరఖాస్తుదారులు ఆసక్తి చూపడం లేదు.

**రాయితీ గడువు మరో వారం రోజులు మాత్రమే..** ఎల్ఆర్ఎస్పై ప్రభుత్వం అందిస్తున్న రాయితీకి కేవలం వారం రోజులు మాత్రమే ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యత్రాంగం వివిధ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. రాయితీ గడువు మరో వారం రోజులలో ముగియడంతో మున్సిపల్ అధికారులు ఎల్ఆర్ఎస్పై ప్రత్యేక దృష్టి పెట్టారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు వార్డు ఆఫీసర్లు ధరఖాస్తు ధారులకు ఫోన్ చేసి ఎల్ఆర్ఎస్ ఫీజ్ చెల్లించాలని కోరుతున్నారు. ఇలా అధికారులు ఎల్ఆర్ఎస్ ప్రత్యేక దృష్టి పెట్టడంతో కొందరు ధరఖాస్తు దారులు ఫీజ్ చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. మిగిలిన వారం రోజుల్లో ఎంత మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారో వేచి చూడాలి.

# తరచు ప్రమాదాలకు గురవుతున్న వికారాబాద్ డిపో ఆర్టీసీ బస్సు...

● ఈ ప్రమాదానికి అతివేగం అజాగ్రతే కారణం
● బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు
● భార్య పరిస్థితి విషమం, భర్తకు గాయాలు
● చికిత్స నిమిత్తం ఇషా ఆసుపత్రికి తరలింపు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీలత.


చికిత్స పొందుతున్న వెంకటేష్.

కోటపల్లి,మేజర్‌న్యూస్ (మార్చి 24): భార్య భర్తలు బైకుపై వస్తుండగా వెనక నుండి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ఐ గఫ్ఫార్ తెలిపిన వివరాల ప్రకారం.... కోటపల్లి మండలం రామాపూర్ గ్రామానికి చెందిన సాలె వెంకటయ్య అయన భార్య శ్రీలతతో కోటపల్లి సంతకు రాంపూర్ నుండి బైక్ ( ఎపి28డిఎఫ్ 2231) పై వస్తుండగా.. వికారాబాద్ నుండి అతివేగంతో వస్తున్న ఆర్టిసి బస్సు ( ఏపి29 ఎజడ్ 3277) రాంపూర్ ఇస్మాయిల్ దాబా వద్ద బైకును వెనక నుండి ఢీకొనడంతో బైకుపై వస్తున్న వెంకటేష్, అయన భార్య శ్రీలత లు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో వెంకటేష్ అయన భార్య శ్రీలత తలకు బలమైన గాయాలు కాగా.. వెంకటేష్ కు స్వల్పంగా గాయపడ్డారు. ఇది గమనించిన సదరు వ్యక్తులు వెంటనే మెడిస్టార్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించగా వెంకటేష్ భార్య శ్రీలత తలకు బలమైన గాయం రావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు నిర్ధారించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వికారాబాద్ ఇషా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాద విషయమై న్యాయం చేయాలని ప్రమాదానికి గురైన వెంకటేష్ మేనమామ తలారి మాధవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు.

**★ తరచు ప్రమాదాలకు గురి అవుతున్న వికారాబాద్ ఆర్టీసీ.....**

వికారాబాద్ డిపో నుండి కోటపల్లి కి వస్తున్న లోకల్ ఆర్టీసీ బస్సు తరచూ ప్రమాదాలకు గురవుతున్న సంఘటన అందరికీ తెలిసినదే. గత నెల రోజుల క్రితం ఇదే లోకల్ బస్సు వికారాబాద్ నుండి అతివేగం అజాగ్రత్తతో వస్తు... జిన్నారం సమీపంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మరువక ముందే నేడు రామాపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు వస్తున్న బైకును ఢీకొన్న సంఘటన మరొకటి నమోదయింది. ఈ విషయమై ముమ్మందు ఆర్టీసీ అజాగ్రత్తల పై కట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దివ్యాంగుల కోసం యూడీఐడి కార్డు

● అవగాహన సదస్సు
● యూడీఐడి ద్వారా సులభంగా పథకాలు, సేవలు
● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 24)ః మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం యూనిక్ డిజబిలిటీ ఐడెంటిటీ కార్డు (యూడీఐడి) జారీపై అవగాహన సదస్సు మేడ్చల్‌లోని ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా మాట్లాడుతూ, "దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ఈ పథకాలన్నిటిని పొందేందుకు యూడీఐడి కార్డు ఎంతో కీలకం. ఇది ఒక్క గుర్తింపు పత్రంగా మాత్రమే కాకుండా, దివ్యాంగులకు అందాల్సిన సౌకర్యాల కోసం ఒక సాధనంలా పనిచేస్తుంది అని పేర్కొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. సాంబశివరావు మాట్లాడుతూ, "ప్రతి దివ్యాంగుడు యూడీఐడి వెబ్‌సైట్‌లో తప్పకుండా తన వివరాలను నమోదు చేసుకోవాలి. దీని ద్వారా వారికి అందే సేవలు, పథకాలు మరింత వేగంగా అందుతాయి" అని చెప్పారు. ఈ సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యూడీఐడి నమోదు విధానం వివరించారు. మీ సేవా కేంద్రాల్లో అందుబాటు లో ఉన్న ఆపరేటర్ల సహాయంతో దివ్యాంగులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సదస్సులో సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత, వైద్య శాఖ అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్‌లు, ఎంపీడీవోలు, గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, అనేకమంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# నేడు తైబజార్ బజార్ వేలం పాట..

●దమ్మాయిగూడ మున్సిపాలిటీలో
కమిషనర్ ఎ. నాగమణి ఆధ్వర్యంలో నిర్వహణ

కీసర, మేజర్ న్యూస్(మార్చి 24):
2025-2026 సంవత్సరానికి గాను తైబజార్ బజార్‌కు సంబంధించిన వేలం పాటను మార్చి 25వ తేదీ మంగళవారం(నేడు) ఉదయం 11:30 గంటలకు దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి ప్రకటించారు. ఈ వేలంలో పాల్గొనదలచిన అభ్యర్థులు అదే రోజు ఉదయం 9:00 నుంచి 10:30 గంటల మధ్య దరఖాస్తు ఫీజు రూ.1000/- చెల్లించాలి. దారావత్తుగా రూ.1,50,000/- డిపాజిట్ చెల్లించిన అభ్యర్థులు వేలంలో పాల్గొనవచ్చు. వేలం పాటను పూర్తిగా పారదర్శకంగా, నియమ నిబంధనలతో కూడిన విధంగా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# ప్రైవేట్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

● తుర్కపల్లి గ్రామానికి చెందిన
షాదుల్లా ఘటన స్థలంలోనే మరణం



ఢీ కొన్ని బస్సు,


మృతి చెందిన వ్యక్తి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 24)ః జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శామీర్ పేట మండలంలో సోమవారం ఉదయం దారుణ రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. తుర్కపల్లి గ్రా మానికి చెందిన షాదుల్లా (27) హోండా ఆక్టీవ వాహనంపై మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి వెళ్తుండగా, ఆర్కే ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ బస్సు అతని వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షాదుల్లా తలకు తీవ్ర గాయమవ్వడంతో ఘటన స్థలంలోనే మృతిచెందినట్లు జినోమ్ వ్యాలీ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు సీఐ వెంకటరెడ్డి తెలిపారు. ఈ ఘటనతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్న గౌడ్



దోమ,మేజర్‌న్యూస్ (మార్చి 24)ః
దోమ మండల పరిధిలోని అయినా పూర్ గ్రామంలో సోమవారం పరిగిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల ఎమ్ జి ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులతో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్న గౌడ్ స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. దశలవారీగా గ్రామంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులు చేపడతామని పేర్కొన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శేషమోల వెంకటయ్య, రవికుమార్ గౌడ్,నల్ల రాజు,ఎర్ర రాములు,జోగు వెంకటయ్య, నర్సపొల్ల అంజిలయ్య, జోగు యెల్లప్ప, నల్ల సాయిలు, బోయిని రాఘవేందర్, జహంగీర్, పిట్ల నర్సింలు, నల్ల మైబు, ఖదీర్, బుర్ర అంజిలయ్య, గుడ్ల రాములు, ,దోమ రాములు, బోయిని నర్సిములు, కుమ్మరి దస్తయ్య,పొట్ట అంజిలయ్య, సలాం, రహీం పిట్ల నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఉపాధి హామీ గోడ కూలి విద్యార్థి మృతి


మృతి చెందిన బాలుడు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 24)ః కుల్కచర్ల మండలం అల్లాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఉపాధి హామీ గోడ కూలి విద్యార్థి మృతి చెందాడు. వివరాల ప్రకారం..అల్లాపూర్ గ్రామానికి చెందిన విస్లావత్ లక్ష్మణ్, కొమల దంపతుల కుమారుడు విస్లావత్ సాయి (4) స్థానిక తండాలోని అంగన్వాడి సెంటర్ లో చదువుకునేందుకు ఉదయం అంగన్వాడి కేంద్రం సెంటర్ కి వెళ్లాడు. తోటి విద్యార్థులతో ఆడుకుంటున్న క్రమంలో ఆవరణలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన దిమ్మె విస్లావత్ సాయి పై పడటంతో సాయి కి తీవ్ర గాయాలు కాగా వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



★ బాధిత కుటుంబానికి అండగా ఉంటాం ః ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ అంగన్వాడి కేంద్రంలో గోడకూలి మృతి చెందిన విద్యార్థి సాయి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో మాట్లాడి మృతుడి తల్లికి అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్టు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ద్వారా రూ. 5వెలు ఆర్థిక సహాయం అందించారు.

# అప్పుడు లేని ఆరాటం ఇప్పుడెందుకు...?

- ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన పారిశుద్ధ్య సిబ్బంది ధర్నా
- ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్న అక్రమదారులపై కూడ టౌన్ ప్లానింగ్ ఇలాగే ఉంటే బాగుండు

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24): గత పది సంవత్సరాలుగా ఇంటి పన్ను చెల్లించనందుకు పాశుద్ధ్య కార్మికులు బైటయించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్లో నందు ఉన్న జాన్ మిల్టన్ హైస్కూల్ సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పారిశుద్ధ్య కార్మికులు ధర్నాకు ఉపక్రమించారు.వివరాలలోనికి వెడితే గత పది సంవత్సరాలుగా జాన్ మిల్టన్ హై స్కూల్ యాజమాన్యం 3,03,897 ఇంటి పన్ను బకాయి ఉన్నారు. బిల్డింగును సీజ్ చేసేందుకు వస్తే పాఠశాల సిబ్బంది సహకరించనందున పాఠశాల ముందు కార్పొరేషన్ ఏ ఎం సి సెక్షన్ అధికారి వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్లు మున్సిపల్ సిబ్బంది జవాన్లు వర్క్ ఇన్స్పెక్టర్లు టౌన్ ప్లానింగ్ చైన్ మెన్స్ కామాటీలు స్వీపర్లు బైఠాయించడం, ఆశ్చర్యానికి గురి చేసింది అని కాలనీవాసులు అనుకుంటున్నారు.గత పది సంవత్సరాలుగా లేని ఆరాటం పన్నుల వసూళ్ల లక్ష్యం సాధించడానికి పార్టీ బడా నాయకుల ప్రోత్బలంతో ఇది జరుగుతుందా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు పార్కు స్థలాలు కబ్జాకు గురి అవుతుంటే ఆ కబ్జాను అడ్డుకునేందుకు ఎంత మంది పారిశుద్ధ్య సిబ్బంది




ఎంతమంది అధికారులు అడ్డుపడుతున్నారో, కబ్జాదారులకు వత్తాసు పలుకుతు వాటాల వైపు మొగ్గ చూపిస్తున్నారో తెలియడం లేదని పలువురు కాలనీవాసులు అనుకుంటున్నారు. ఇలా చేయడం కొంతవరకు కార్పోరేషన్ కు మేలు కావచ్చు కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడే ఎందుకు పారిశుద్ధ్య సిబ్బంది పాఠశాల ముందు బైఠాయించారని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అదేవిధంగా అక్రమాలపై కూడ కార్పొరేషన్ అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

# మహేశ్వరం అభివృద్ధి కోరకు ఫ్యూచర్ సీటిలో చేర్చాలి

- అనుమతి లేకుండా రైతుల భూసేకరణకు వ్యతిరేకం
- బిజెపి సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్

మహేశ్వరం, మేజర్‌న్యూస్ (మార్చి 24 )ః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఫ్యూచర్ సీటిలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను పరిగణలోకి తీసుకోవాలని బిజెపి జాతీయ నాయకులు పాపయ్య గౌడ్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని బిజెపి మండల శాఖ అధ్యక్షులు టి. యాధిష్ ఆద్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సీటిలో కలపాలని విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచర్ సీటికి అతి ద గ్గరలో ఉన్న మహేశ్వరం మండలంలోని గ్రామాలను కలపకుండా దూరంగా ఉన్నటువంటి గ్రామాలను ఏలా ఫ్యూచర్ సీటిలో విలీనం చేస్తారని మండిపడ్డారు. అభివృద్ధి కోరకు ఫ్యూచర్‌సీటిలో గ్రామాల విలీనానికి సహకరిస్తాం తప్పా వ్యవసాయ పనులు కోనసాగిస్తున్న రైతుల భూములను సేకరించడానికి బిజెపి పార్టీ తరుపున పూర్తిగా వ్యతిరేకిస్తామన్నారు. ఇప్పటికే ఫార్మాసీటి, ఫ్యూచర్ సీటి నిర్మాణానికి వేల ఎకరాలను ప్రభుత్వాలు సేకరించిన, మరీంత భూమిని సేకరించాల్సిన అవసరం ఎముందని ప్రశ్నించారు. పోర్త్‌సీటి పేరుతో


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

సేకరించిన భూములను వ్యాపారం కోరకు కాకుండా అభివృద్ధిలో భాగం అయ్యే కంపెనీలకు ఇవ్వాలని కోరారు. బడా భుస్వాముల వద్ద ఉన్న భూములను కాకుండా అరకోర భూములు ఉన్న రైతుల వద్ద భూములను సేకరించడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకులు అనంతయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్‌యాదవ్, కుండే వెంకటేష్, మాధవ చారి, వెంకటేష్ గౌడ్, శ్రావణ్, రవీందర్ రెడ్డి, చింటు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 24): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మత సామరస్యానికి ప్రతీక. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో మసీద్‌లో ప్రత్యేక ప్రార్థన అనంతరం ఉపవాస దీక్షను విరమింపజేశారు.కొత్తగూడ గ్రామానికి చెందిన సౌడపు శేఖర్ గౌడ్ ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సామ ప్రకాష్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, దీక్షిత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఎండి ఖాదీర్, ఎండి అజీజ్,ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు, ముస్లీం సోదరులు




# అకాల వర్షం... అపార నష్టం...

- వడగళ్లతో కూడిన భారీ వర్షం.
- చిల్మల్ మైలారం గ్రామంలో రాలిన వడ్లు
- బలమైన ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు
- కొట్టుకుపోయిన ఇనుప డబ్బ



బొంరాస్‌పేట్/దుద్యాల్,మేజర్ న్యూస్(మార్చి 24)ః దుద్యాల మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాలలో సోమవారం మధ్యాహ్నం బలమైన ఈదురు గాలులతో, వడగళ్ళతో కూడిన భారీ వర్షం కురిసింది. చిల్మల్ మైలారం గ్రామంలో వడగళ్ల తో కురిసిన అకాల వర్షం రైతన్నలకు అపార నష్టం తెచ్చిపెట్టింది. పంటలు చేతికొచ్చే సమయంలో వడగళ్ల వాన రైతులకు అపార నష్టాన్ని,కష్టాన్ని తెచ్చిపె ట్టాయి. వడ్లు నేలపాలు కావడంతో, భారీ నష్టంతో రైతులకు కన్నీటిని మిగిల్చా యి. దుద్యాల మండల కేంద్రంలో బలమైన ఎదురుగాలులు వీయడంతో, ఇనుప డబ్బా గాలికి కొట్టుకుపోయింది. వృక్షాలు నేలకోరిగాయి. రైతు మొగు లయ్య పొలంలో చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడింది.వడగళ్ళ భారీ వర్షంతో, పొట్ట కొచ్చి, ఈనే దశలో ఉన్న వరి పంట,మామిడి తోటలు దెబ్బతిన్నాయి. అరగంటకు పైగా కురిసిన భారీ వర్షానికి, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉక్కపోతగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

# తట్టేపల్లిని..... పట్టించుకోండి సారూ...

- డ్రైనేజి పైపులు పగిలి రోడ్ల పై ప్రవహిస్తున్న మురుగు నీరు
- పత్తాలేని మండల అధికారులు ...పట్టించుకోని పంచాయతి అధికారులు
- రోగాలతో ఇబ్బందులు పడుతున్న తట్టెపల్లి వాసులు


తట్టెపల్లిలో డ్రైనేజి పైపులైన్ పగలి లికేజి అవుతున్న మురుగు నీరు.


డ్రైనేజి పైపుల నుండి లిక్ అవుతున్న మురుగు నీరు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 24): పెద్దేముల్ మండల తట్టెపల్లి సమస్యలతో తల్లడిల్లుతుంది. డ్రైనేజీ పైపులు పగలడం ... రోడ్ల పై మురుగు నీరు ప్రవహించడంతో రోగాలతో ఇబ్బందులు పడుతున్నామని తట్టెపల్లి వాసులు వాపోతున్నారు. ఈ విషయాన్ని మండల అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి.డ్రైనేజీ పైపులు లికై మురుగు నీరుతో రోగాల భారిన పడుతున్న పట్టించుకునే వారు లేరని అంటున్నారు. కనీసం పంచాయతి అధికారులకు పిర్యాదు చేసిన పంచాయతిల్లో నిధులు లేనిది ఏమి చేయాలన్న ఆరోపనలు వస్తున్నాయి. కాగ మండల అధికారులు గ్రామాలకు అసలుకే కన్నెత్తి చూడరు.గత రెండు సంవత్సరాల నుండి పలు వార్డుల ప్రజలు మురుగు నీటితో ఇబ్బందులు పడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని, గతంలో ఇదే విదంగా మురుగునీటితో గ్రామంలో సుమారు 100 మందికి పైగా వాంతులు, విరోచనాలు వచ్చి ఆసుపత్రుల పాలన సంఘటనలు ఉన్నా , ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామ ప్రజలు అంటున్నా రు.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి తట్టెపల్లిలో ఉన్న డ్రైనేజి సమస్యలతో పాటు లికేజి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.


నిండిన డ్రైనేజి.

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలి

● అదనపు కలెక్టర్ సుధీర్ ● జిల్లా పరిషత్‌లో

**16 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేత**



నియమాక పత్రాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 24)ః ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్, (జడ్పి సిఇవో)సుధీర్ కుమార్ అన్నారు. జిల్లా పరిషత్ ద్వారా 16 మంది అర్హులకు సోమవారం కారుణ్య నియమక పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... , పంచాయతి రాజ్ శాఖలో ఖాళీలు లేక దీర్ఘకాలంగా కారుణ్య నియామకాలు చేపట్టలేదన్నారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క లు ప్రత్యేకంగా చొరవ తీసుకొని అటెండెర్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్లు గా అప్ గ్రేడ్ చేసి కారుణ్య నియామకాలను చెప్పట్టడం జరిగిందని చెప్పారు. జిల్లా పరిషత్ వికారాబాద్లో మొత్తం 16 మందికి పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు ప్రజలకు నాణ్యమైన సేవలు అందిచేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందకుమార్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. సంవత్సరాల తరబడి ఈ నియమాలను చేపట్టాలని ప్రభుత్వం పై తీవ్ర వత్తిడి తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ప్రత్యేక చోరవతో ఈ నియమకాలను అందిచడం చాలా గొప్ప విషయమని దీనికి వారికి సంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్, జిల్లా పరిషత్ సిబ్బంది చంద్ర శేఖర్, వినయ్ కుమార్, బెన్నీ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ కార్యదర్శి, ఉపాధ్యక్షుల నియంత పోకడలు నియంత్రించాలి

● కోర్టు ఆదేశాల ఆధారంగా అధ్యక్షుడిగా పాలన సాగించాలి అంటూ హరిప్రసాద్ రావుకు ఓనర్స్ మద్దతు

● అసోసియేషన్‌లో పోలీసులు, రాజకీయ జోక్యం తగదు



ఓనర్స్ సమావేశం అయిన దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 24) : పోచారం సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు నియంత పోకడలు రోజు రోజుకు శృతిమించి పోతున్నాయని, వారిని నియంత్రించాల్సిన అవసరం ఎంతైన ఉందని టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మానించారు. గత కొన్ని రోజులుగా సంస్కృతి టౌన్‌షిప్‌లో అసోసియేషన్ కార్యదర్శి ఇందిర ప్రియదర్శిణి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణలు గత కొన్ని రోజుల క్రితం అద్దెకుంటున్న ఉమా అనే మహిళపై దాడి చేయడం, ఆమె సెల్ఫి వీడియో తీసుకొని ఆత్మహత్య యత్నం చేసుకోవడంతో కోర్టు ఆదేశాల మేరకు అధ్యక్షుడిగా కొనసాగుతున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు వర్గం, ప్రత్యర్థి వర్గం అయిన ఇందిర ప్రియదర్శిని, సత్యనారాయణల వర్గాల మధ్య వార్ కొనసాగుతూ వస్తుంది. వీరి తీరుతో టౌన్‌షిప్‌లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఇందిర, సత్యనారాయణలు నియంత పోకడలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని, హరిప్రసాద్ వర్గం సోమవారం సాయంత్రం మొదట ఆక్సిజన్ పార్కులో సమావేశం అనుకున్నప్పటికి, అక్కడ అనుమతించక పోవడం, గుడిలో అనుమతించక పోవడంతో సి8 వద్ద సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఇలాంటి నియంత పోకడలను ఎప్పుడు చూడలేదని, టౌన్‌షిప్ ఓనర్స్ ఓట్లతో గెలిచిన అసోసియేషన్ సభ్యులు టౌన్‌షిప్ నిర్వాహణ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ సీనియర్ సిటిజన్స్‌కు కావాల్సిన సహయ సహకారాలు అందించాల్సింది పోయి, టౌన్‌షిప్ నిర్వాహణ గాలికి వదిలి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పలువురు ఓనర్స్ వాపోయారు. ఇలాంటి వారు పదవులలో కొనసాగే నైతిక బాధ్యతను కోల్పోయారని, సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి, పాలకవర్గాన్ని తొలిగించడమా, లేక నియంత్రచడమా అనే దానిపై చర్చించాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. కోర్టు స్టే ద్వారా అధ్యక్షుడిగా కొనసాగుతున్న హరి ప్రసాద్ రావు సీట్లో కూర్చొని అసోసియేషన్ నిర్వాహణ బాధ్యతలు నిర్వహించాల ని దానికి పూర్తి స్థాయిలో ఓనర్స్ మద్దతు ఉంటుందని తెలిపారు. అసోసియేషన్‌లో పోలీసుల జోక్యం తగదని, రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు. కనీసం సమావేశం ఏర్పాటు చేసుకోకుండా అడ్డుకోవడం దురదృష్టకర మని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు, మాజీ అధ్యక్షుడు మెట్టు బాల్‌రెడ్డి, అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, టౌన్‌సిప్ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి అవగాహన ర్యాలీ

● పాల్గొన్న జిలాల వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వై వెంకటరమణ, టిబి నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్రయాదవ్




ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు.

వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 24)ః ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని రామయ్య గూడా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్‌లు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... టీబీ వ్యాధి సాధారణంగా ఒకరి నుండి మరొకరికి గాలి ద్వారా వ్యాపిస్తుందన్నారు. టీబీ వ్యాధి లక్షణాలు జ్వరము, తేమడతో కూడిన దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడడం, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని తెలిపారు. టీబీ వ్యాధి కలిగిన రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాధి క్రిములు గాలిలో కలుస్తాయి. ఈ గాలిని ఇతరులు పిలిచినప్పుడు పోషకాహార లోపం అనారోగ్యంతో ఉన్నవారికి టీబీ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆరోగ్యవంతులకు టీబీ వ్యాధి సోకే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి టిబి వ్యాధి సోకిన వారు వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకోవాలన్నారు. చికిత్స కాలం 6 నుండి 8 నెలల వరకు ఉంటుందన్నారు. వైద్య సిబ్బంది టిబి నిర్ధారణ అయిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తి చికిత్స తీసుకునే విధంగా చూడాలన్నారు. కుటుంబ సభ్యులు కూడాటిబి రోగి పూర్తి చికిత్స తీసుకునే విధంగా జాగ్రత్తపడాలన్నారు. చికిత్స కాలంలో రోగికి మంచి పోషకాహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ సృజన, డాక్టర్ సౌమ్య, వైద్య సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూరు బాలాజీ ఆసుపత్రిలో

# అరుదైన కిడ్నీ సర్జరీ సక్సెస్

● డాక్టర్లకు ప్రశంసల వెల్లువ

● వైద్య సేవలో పేరు గాంచిన బాలాజీ ఆసుపత్రి

● వివరాలు వెల్లడించిన డాక్టర్ సంపత్ కుమార్




తొలగించిన కిడ్నీ దృశ్యం.

తాండూరు మేజర్ న్యుస్ (మార్చి 24)ః వికారాబాద్ జిల్లా తండూరు పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో సోమవారం నాడు అరుదైన కిడ్నీ సర్జరీ చేశారు. పలువురు డాక్టర్ల నేతృత్వంలో మూడున్నర గంటల పాటు సర్జరీ చేసి ఫెయిల్ అయిన కిడ్నీ తొలగించారు. తాండూరు నియోజకవర్గం యాలాల మండలం దబ్బా తండాకు చెందిన పిట్లి భాయ్ అనే మహిళకు కిడ్నీ సర్జరీ చేశారు. ఈమెకు గతంలో హైదరాబాద్ నగరంలోని ఒక ఆసుపత్రిలో సర్జరీ చేయగా ఫెయిల్ కావడం జరిగింది ఇక్కడ రెండవసారి రీడ్ సర్జరీ చేసారు. డాక్టర్లు ఐన రణధీర్(యూరాలజిస్ట్),ఆశిష్ (అనస్థీషియా),అఘాద, నాగ దివ్య,మెహబూబ్,నూరియా డాక్టర్ల చేత అరుదైన సర్జరీ జరిగినట్లు బాలాజీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇక్కడి బాలాజీ ఆసుపత్రిలో అరుదైన సర్జరీలు తరచుగా జరగడం,సక్సెస్ కావడంతో పలువురు అభినందిస్తున్నారు. ఎంతో ఓర్పుతో సర్జరీ చేసిన డాక్టర్ల బృందంకు ప్రశంసలు వెల్లువెత్తాయి.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో 5 లక్షల ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలు అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, రఘురాం రెడ్డి, గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు సేవ మార్గాన్ని ఎంచుకోవాలి

● చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ● నరేష్ కుమార్




పూడుర్ మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః సమాజ సేవ చేయడంలో యువకులు ముందుండాలని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నరేష్ కుమార్ అన్నారు. కీ.శే. ఎనికెపల్లి ఎల్లయ్య జ్ఞాపకార్థం సోమవారం మండల పరిధిలోని చేన్గోముల్ గ్రామంలో స్థానికులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజలకు మంచినీటి దాహార్తిని తీర్చాలన ఆలోచన రాజుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గతంలో పోలీస్ స్టేషన్ మండలంలోనే పెద్ద గ్రామం కావడంతో ప్రజలు అనేక గ్రామానికి వస్తూపోతూ ఉంటారు. వేసవిలో వారి దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేశారన్నారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పరిగి అసెంబ్లీ కో-కన్వీనర్ మనోహర్ గౌడ్,సుధాకర్, యాదయ్య, అర్జున్, శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, ఆటో యూనియన్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలి

## రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు పి. రాజగోపాల్ గౌడ్‌ని కలిసిన బిజెపి నాదర్గుల్ నాయకులు




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 24):నాదర్గుల్ గ్రామం శక్తి కేంద్ర ఇన్చార్జ్ భారతీయ జనతా పార్టీ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు పంతంగి రాజగోపాల్ రెడ్డిని పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భూపాల్ గౌడ్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపు ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెపరెపలాడేలా బిజెపి విజయాన్ని తప్పకుండా సహకారం చేయాలని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనతో విసిగి చెందిన భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని, ఈ సంకల్పాన్ని విజయంగా మలచడం మన బాధ్యత అని భూపాల్ గౌడ్ స్పష్టం చేశారు. ఆయన నాయకత్వంలో గ్రామ స్థాయిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రతి కార్యకర్త తృప్తిగా పని చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఏనుగు రామిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తోటా ప్రతాప్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మద్రి అంజిరెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, అందెల ఐలయ్య యాదవ్, తోట అరవింద్ రెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్, మంత్రి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మంత్రి కృష్ణ, వంక ప్రభాకర్, సతీష్, నంద, పవన్ కుమార్, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# అకాలవర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 24): మాడ్గుల మండలంలో ఈనెల 23న కురిసిన భారీ ఈదురుగాలుల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సోమవారం మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులతో కలిసి ఆమనగల్లు వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు శోభారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో అకాల వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న పంటలను ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు పరిశీలించి పంట నష్టం వివరాలను నమోదుచేసుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని నాగిల్ల, ఇర్విన్, అన్నెబోయిన్‌పల్లి తదితర గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆయా క్లస్టర్ల ఏఇఓలు పరిశీలించి పంట నష్టం వివరాలను నమోదుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఏడిఏ శోభారాణి, ఏ.ఓ అరుణకుమారిలు మాట్లాడుతూమండలంలో సుమారు 165మంది రైతులకు చెందిన 350 ఎకరాల్లోపంటలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈదురుగాలులతో



దెబ్బతిన్న పంటల నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. వారి వెంట ఆయా క్లస్టర్ల ఏఈఓలు రాజేష్‌నాయక్, ప్రియాంకఘోష్, నవ్య, వరుణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయకస్వామి ప్రసాదం దక్కించుకున్న బిజెపి మండలాధ్యక్షుడి దంపతులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 24): మాడ్గుల మండలం అందుగుల, కుభ్యాతాండ గ్రామపంచాయతీల పరిధిలోని రంగనాయకస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వేభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం కన్నులపండువగా నిర్వహించిన స్వామివారి కళ్యాణానికి వివిధ పార్టీల నేతలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా నిర్వహించిన 5 కొబ్బరికాయల వేలంలో మొదటి కొబ్బరికాయను మండల పరిధిలోని నర్పంపల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ 30వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా పెద్దయ్య యాదవ్ తన భార్య అలివేలు, కుమార్తె మీనాక్షి, కుమారుడు సిద్ధుయాదవ్‌లతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సింహాచారి, అందుగుల మాజీ ఎంపీటీసీ నిరంజన్, బిజెపి గిరిజన మోర్చా మండలాధ్యక్షులు నేనావత్ మంగ్తానాయక్, కుభ్యాతాండ మాజీ ఉపసర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్, నాయకులు వంగూరి వెంకటరెడ్డి , వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి: షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 24):పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల సోదర భావాన్ని పెంపొందిస్తాయని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా జల్ పల్లి గ్రామంలో షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్షలను విరమింప జేశారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, అల్లా ఆశీస్సులతో మనుషులంతా సోదర భావంతో ఉండాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా కృపతో రంజాన్ మాసంలో అందరూ సుఖ





శాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, ఎనగండ్ల శ్రీధర్ గౌడ్, చింతకింది నవీన్ గౌడ్, జహీరుద్దీన్, నవాజ్, మేరాజ్ పటేల్, బొర్ర జగన్, వెంకటేష్, బబ్బు, మల్లికార్జున్, బాలాజీ, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 50శాతం రాయితీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 24): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మహిళా రైతులకు 50శాతం రాయితిపై వ్యవసాయ పనిముట్ల/ మంజూరు ఛేయడం జరుగుతున్నట్లు మాడ్గుల మండల వ్యవసాయశాఖ అధికారిణి అరుణ కుమారి తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా ప్రభుత్వం ఎస్ఎమ్ఏఎమ్ పథకం ద్వారా మహిళా రైతులకు మాత్రమే 50శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు మంజూరుచేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ పథకానికి దరకాస్తు చేసుకునే మహిళా రైతులు తమ పేరిట కలిగిన భూమి పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ ప్రతితో పాటు దరకాస్తు ఫారం, ఆధార్‌కార్డు, ట్రాక్టర్ ఆర్‌సి (సంబంధిత పనిముట్ల కొరకు ) జతచేసి స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో లేదా ఆయా క్లస్టర్ ఏఇఓలకు అందజేయాలని ఏఓ అరుణకుమారి కోరారు.

# అభివృద్ధికి నోచుకోని శ్రీరామ కాలనీ

★కాలనీ సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

★చర్యలు చేపట్టాలని అందేలా శ్రీరాములకు బీజేవైఎం నాయకుల వినతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 24):మహానగరం చుట్టూ ఉన్న శివారు ప్రాంతాలు దినదినాన అభివృద్ధి చెందుతున్నాయి. కానీ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ మాత్రం అందుకు భిన్నంగా అభివృద్ధికి నోచుకోవడం లేదని జల్ పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు బీజేవైఎం నాయకులు. శ్రీరామ కాలనీలో అనేక సమస్యలు తిష్ట వేశాయని, అభివృద్ధికి ఆమడ దూరంలో శ్రీరామ కాలనీ ఉందని తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీలో అధిక శాతం ఇంటి పన్నులు చెల్లించేది శ్రీరామ కాలనీ ప్రజలేనేనని, కానీ అధికారులు మాత్రం ఇక్కడి సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇరుకు రోడ్లతో ప్రజలు ప్రయాణానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అందేలా శ్రీరాములుకు తెలిపారు. శ్రీరామ కాలనీ సమస్యలపై అధికారులను ప్రశ్నించి, అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ హరికృష్ణ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గౌర మురళి, సుమిత్, బీజేవైఎం కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచాలను కరువు మండలంగా ప్రకటించాలి

★ మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : మంచాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అస్మత్‌పూర్ గ్రామంలో ఓ రైతు పండించిన టమాటకు ధర లేక , నీరు లేక ఎండిపోయిన వంకాయ సాగును ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాలలో వరి చేలు నీరు లేక ఎండిపోతున్న పరిస్థితి మండలంలో ఉందన్నారు. ఎండిపోతున్న పంటలకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందజేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు వినోద్ కుమార్, రైతులు గణేష్, లింగం, కృష్ణ, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**● మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి**

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 24)ః అకాల వర్షాలకు నష్టపోయిన పంటల రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మర్పల్లి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరి ది లోని ఎంక తల రామ్నాథ్ గుడు పల్లి గ్రామ పరిధిలోని ఉల్లిగడ్డ మొక్కజొన్న పంటలను ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత శనివారం కురిసిన వడగండ్ల వర్షానికి అధిక గాలులకు ఉద్యాన పంటలకు నష్టం వాటిలిందని వాటిలో అధికంగా ఉల్లిగడ్డ పంటనష్టపోవడం జరిగిందన్నారు. పంట నష్ట వివరాలను గౌరవ స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. రెండు రోజుల్లో పంట నష్ట వివరాలను పూర్తి చేసి పై అధికారులకు అందజేయాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



ఉద్యానవన అధికారి అక్షిత రెడ్డి, వ్యవసాయ అధికారి జయశంకర్ వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసులు, పెంటయ్య, చంద్రిక, ఆర్ఐ యాదగిరి, ఆయా గ్రామాల నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉదయ్‌భాను చిబ్ జన్మదిన వేడుకలు



ఉదయ్‌భాను చిబ్ జన్మదిన వేడుకల్లో యం.కృష్ణంరాజు, నాయకులు

కొడంగల్, మార్చి 24 (మేజర్‌న్యూస్): యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్‌భాను చిబ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేస్తున్న యం.కృష్ణంరాజు

కృష్ణంరాజు మాట్లాడుతూ ఉదయ్‌భాను చిబ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు జూనియర్ కృష్ణంరాజు, యం.వెంకటేశం, జీ.రాము, భాస్కర్, సుభాష్, నరేందర్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

**– ఆలయాలు భారతదేశ ఆధ్యాత్మిక సంపద**

**–కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

ఆలయాలు అనేవి భారతదేశం ఆధ్యాత్మిక సంపద అని మౌలా లి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లోని శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ ఆలయాన్ని ఇంత అద్భుతంగా పురోభివృద్ధి చేసిన ఆలయకమిటీని అభినందించారు. తాను కార్పొరేటర్ గా విజయం సాధించిన ట్టు ప్రకటించగానే తన అనుచరులతో కలిసి మొదటగా దర్శనం చేసుకున్నది ఈ ఆల యాన్నే అని ఆమె గుర్తుచేసుకున్నారు. అప్పుడు ఈ ఆలయం చాలా దయనీయ స్థితిలో ఉండేదని, పురాతనమైన ఈ ఆల యాన్ని అద్భుతంగా రూపు దిద్దుకోవడానికి సహకరించిన దాతలకు, ఆలయ అభివృద్ధి కోసం కష్టపడ్డ కమిటీ సభ్యులకు, అలాగే ప్రతిరోజు ఆలయానికి వస్తున్న భక్తులందరికీ శుభాభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధితోపాటు భరత్ నగర్, శ్రామిక నగర్ నెహ్రూ నగర్, గణేష్ నగర్ కాకుండా మౌలాలి లోని అన్ని కాలనీలు కూడా అభివృద్ధి చెందు తున్నాయని, గత నాలుగున్నర ఏళ్లుగా మౌలాలి డివిజన్ ప్రజలంతా చూస్తున్నార న్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు, అలాగే దాతలందరికీ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పేదలకు ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, మహేందర్, లోకేష్, ఎల్లం, రాజేష్ యాదవ్, కిరణ్ కుమార్, భాస్కరాచారి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపి యస్.వి గణేష్ బాబుకు సేవారత్న" పురస్కారం ప్రధానం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సర్వేజనా సుఖినోభవంతు(సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ)వారి సేవా స్వర్ణ నంది,విశ్వావసు ఉగాది జాతీయస్థాయి పురస్కారాలు ప్రధాన ఉత్సవం సుందరయ్య కళానిలయం బాగ్లింగంపల్లి జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షులు మండడి కృష్ణారెడ్డి సభాధ్యక్షతన జరిగింది, గౌరవ అతిథిగా కళా రత్న డా. ఎస్వీ భారతి జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య విశ్రాంత హైకోర్టు జడ్జి, చైర్ పర్సన్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తెలంగాణ, జస్టిస్ నారాయణ విశ్రాంత హైకోర్టు జడ్జి,ముఖ్యఅతిథిగా, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ విశిష్ట అతిథి గౌరవనీయులు లయన్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్, ఈ సూర్యతేజ కొరియో గ్రాఫర్, యోగా మాస్టర్ లయన్ డాక్టర్ ఎస్ కోటేశ్వర రావు, లయన్ ఉమా శంకర్ రెడ్డి గారు,శ్రీ పెంటపాటి కృష్ణాది శేషు , లయన్ శ్రీమతి నైనా దేవి విచ్చేశారు మండడి కృష్ణా రెడ్డి మాట్లాడుతు తల్లీ దండ్రులను ప్రేమ గా భాధ్యతతో సేవించాలి అని, జస్టిస్ చంద్రయ్య గారు మాట్లడుతూ ప్రేమ సేవా అవసరమన్నారు.సర్వేజనా సుఖినోభవంతు సంస్థ స్థాపకులు లయన్ డాక్టర్ ఈఎస్ సూర్యనారాయణ మాస్టర్ గారు మాట్లాడుతూ 8వ వార్షికోత్సవం, సేవా స్వర్ణ నంది విశ్వావసు ఉగాది జాతీయ పురస్కారములు గత రెండు నెలలుగా అభ్యర్థులను చాలా క్షుణ్ణంగా పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది. వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన వారికి, సేవ చేసిన వారికి సత్కరించడం మా అదృష్టం, అందరికీ సంఘం పట్ల, వృత్తి పట్ల బాధ్యతను పెంచుతాయని, ప్రోత్సహిస్తాయని ఆశిస్తున్నాను.గణేష్ బాబు వృత్తి సీనియర్ కస్టమర్ ఇంజనీర్, క్రికెట్ క్రీడాకారులు, అంపైర్, యోగా టీచర్వృత్తి కూడా సర్వీసెస్ డిపార్ట్మెంట్, ప్రవృత్తి సేవ, గత మూడు దశాబ్దాలుగా తన కష్టార్జితంతో ప్రతినెలా పది శాతం వివిధ రంగాలలో చిన్నపిల్లల ఆరోగ్యం చదువు ఆహారం ,అట్లాగే పెద్ద వాళ్ళ ఆరోగ్యం ఆహారం, దేవస్థానాల నిర్మాణ మున కు, సాహిత్య సేవలో గ్రంథాల ముద్రణకు, యోగ, క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు, కర్మకాండలకు, హాస్పటల్ ఖర్చులకు, ప్రకృతి వైపరీత్యాలకు, ఉచిత హోమియో డాక్టరుగా ఇట్లా ప్రతి రంగంలో కూడా తను సహాయం చేస్తూ నిరా డంబరంగా, దేశభక్తితో, బాధ్యతగా, నిస్వార్థముగా, నిబద్ధతతో జీవిస్తూ తన తల్లిద ండ్రుల ఆశయసాధనకు కనుగుణంగా సామాజిక సేవ చేస్తున్నందుకు అత్యున్నత " సేవా రత్న" పురస్కా రం 2025కు ఎంపిక జరిగింది.గణేష్ బాబు మాట్లాడుతూ తాను చిన్నప్పటీ నుండి తన తల్లిదండ్రుల నుంచి ఈ సేవాతత్పరత నేర్చుకున్నా నని, నేను పనిచేస్తున్న కంపెనీకి (22/7 సొల్యూషన్స్), తనకు సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు, మిత్రులకు, తాను తనకు సేవా శక్తిని ఇవ్వవలసిందిగా భగవంతుని కోరుకుంటున్నాను. ..అన్నారు.

## సంగెంఖుర్దు పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఎంఈఓ రమేష్



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 24)ః మండల స్థాయిలో శిక్షణ ఫౌండేషన్ నిర్వహించిన క్విజ్ పోటీలో సంగెంఖుర్దు ప్రాథమిక పాఠశాల ప్రథమ బహుమతి,జుంటుపల్లి ద్వితీయ బహుమతి, ముద్దాయిపేట్ తృతీయ బహుమతి,విద్యార్థులు ప్రతిభ కనబరిచారు,పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో యలాల్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ముద్దాయిపెట్ ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి,సంగెంఖుర్దు హెచ్ఎం సతీదేవి, జుంటుపల్లి పరమేష్ శిక్షణ ఫౌడేషన్ ఆర్గనైజర్ కాశీనాథ్ యాదగిరి, తుల్జాప్ప, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పైలెట్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు

**మాజీ ఎమ్మెల్యే పైలెట్**



తాండూరు మేజర్ న్యూస్ (మా ర్చి 24)ః తాండూరు పట్టణంలో నేడు మంగళ వారం నాడు స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు పట్టణం లోని క్లాసిక్ గార్డెన్‌లో సాయంత్రం పూట ఈ విందు ను ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా రోహిత్ రెడ్డి ఈ విందును మంచి ఏర్పాట్ల తో ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులతో పాటు పలువురు రావాలి అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సోమవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**● కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల నాయకుడు వినోద్ కుమార్**



విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న వినోద్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 24)ఃవిద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలని కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల నాయకుడు వినోద్ కుమార్ అన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో తుపాకుల తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించారు. దీంతో ఎస్టీ సెల్ మండల నాయకుడు వినోద్ కుమార్ విద్యార్థులను అభినందించి పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమార్, గణేష్, దశరథ్, శంకర్, రాజు, వెంకటేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 24)ః

పరిగి అయ్యప్ప కాలనీలో కొత్తింటి రాఘవేందర్ రెడ్డి –గాయత్రీ వారి నూతన గృహ ప్రవేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి నాయకులు సురేందర్,ప్రవీణ్ కుమార్ రెడ్డి, దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి సంతోష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, జెసిబి సీజ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 24): మాడ్గుల మండలం ఇర్విన్ వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌తో పాటు ఇసుక తవ్వకానికి పయోగించిన జెసిబి యంత్రాన్ని సీజ్ చేసినట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈ మేరకు ఇర్విన్ శివారులో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను , ఇసుక తవ్వకానికి ఉపయోగిస్తున్న జెసిబిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆయన వివరించారు. ఈమేరకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని రెడ్డిపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కాసు జోజి రెడ్డితో పాటు అదే గ్రామానికి చెందిన జెసిబి డ్రైవర్ కాసు నవీన్ రెడ్డిలపై కేసులు నమోదుచేసినట్లు సి వెల్లడించారు.

# పెండింగ్ డిఏలను విడుదల చేయాలి

★పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 24) : రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఐదు డిఏలు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని , దీని మూలంగా ఉద్యోగం మీదనే ఆధారపడి జీవిస్తున్న ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పీఆర్సీని అమలు చేయాల్సినప్పటికి నేటికి అమలు చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాని కోరారు.

# టి.బి.రహిత తెలంగాణ-భారత్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.బి. రహిత తెలంగాణ రాష్ట్రం,భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం-ప్రపంచ టి.వి. దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని చెస్ట్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టి.వి. కేసులను గుర్తించి, త్వరగా నివేదించడం,క్షయ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం అత్యవసరమని ఆయన చెప్పారు. హైదరాబాద్‌ను క్షయ వ్యాధి రహిత నగరంగా మార్చే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. టి.బి. వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రారంభ దశలోనే గుర్తించడం,సరైన మోతాదులో ట్రీట్‌మెంట్ ఇవ్వడంద్వారా బాధితులు భయపడకుండా,వివక్ష లేకుండా సరైన చికిత్స పొందేలా చేయాల్సిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. బి.టి.రహిత హైదరాబాద్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలన్ని తప్పనిసరిగ్గా తమ దగ్గర నమోదైన టి.బి. కేసులను అధికారికంగా ప్రభుత్వానికి నివేదించాల్సిన బాధ్యత వహించాలన్నారు. టి.బి. కేసులను నమోదు చేయడం కేవలం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా చట్టబద్ధమైన కర్తవ్యమని,ని-క్షయ పోర్టల్‌లో 150శాతం నమోదు చేసేలా లక్ష్యంను నిర్దేశించుకుని చురుకుగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా టి.బి. వ్యాధి నిర్మూలనకు విశేషంగా కృషి చేస్తున్న ఉద్యోగులను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి,డా.రాజేశ్వరి,డా. స్నేహ శుక్లా,రాష్ట్ర మహమ్మారి శాస్త్రవేత్త డా.రాజేశ్వరి,డబ్ల్యు.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. స్నేహ శుక్లా,చెస్ట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రవణ్‌కుమార్,టి.బి. అలర్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ మిస్టర్ రమేష్, ప్లాన్ ఇండియా ఎన్.జి.ఓ. మహావీర్ పి.పి.ఎం.,ఎన్.జి.ఓ.భవ్య హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ ,జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమ సిబ్బంది,జె.ఎం.జె. నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో 250మంది నిరుపేదలకు తిరుమలేషుడి దర్శనభాగ్యం



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 24): తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి దర్శనభాగ్యం కలుగని 250 మంది నిరుపేదల ఇబ్బందులు గుర్తించి నందిగామ మండల కేంద్రానికి చెందిన పారిశ్రామికవేత్త ఉప్పల వెంకటేశం, పద్మ దంపతులు. ఎంతోమంది నిరుపేదలు డబ్బులు లేక తిరుపతి, తిరుమల వెంకటేశ్వరుడి దర్శనానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించిన ఉప్పల వెంకటేశం , పద్మ దంపతులు తమ సొంత నిధులు వెచ్చించి రైలు టికెట్ కొనుగోలు మొదలు నిరుపేదల రాకపోకలు, వసతికి సంబంధించిన ఖర్చులను భరించి తిరుమలకు పంపడం జరిగింది.ఈ మేరకు సోమవారం తిరుమలకు బయలేదేరుతున్న భక్తులు ఉప్పల దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# కోఠిలోని వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆశా వర్కర్లు

▶▶ రోడ్లమీదే నినాదాలుచేస్తూ గర్జించిన ఆశా వర్కర్లు.....

▶▶ నిరసన ప్రదర్శన చేస్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18వేలు,ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, ప్రమోషన్, పి.ఎఫ్.,ఈ.ఎస్.ఐ.,ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సోమఎ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకోసం రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఆశా వర్కర్లు తరలివచ్చి,కోఠిలోని వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం ప్రధాన గేట్‌వద్ద బైఠాయించి,తమ నిరసనను వ్యక్తంచేశారు. అయితే అంతకుముందే పలు ప్రాంతాల్లో పోలీసులు ఆశా వర్కర్లను బలవంతంగా అరెస్టు చేశారు. నిరసనను వ్యక్తంచేస్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అడ్డుకుని,అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అటు పోలీసులకు,ఇటు ఆశా వర్కర్లు, యూనియన్ నేతలమీద తీవ్ర వాగ్వీదాలు చోటుచేసుకోవడంతో,రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మిని,ఉపాధ్యక్షులు భూపాల్‌ని,నగర సౌత్ అధ్యక్షురాలు మీనా,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శినీలాదేవి,హేమలత,గంగవణి,సావిత్రి,రుక్మిణి,నూర్జహన్, మహేందర్‌లతోపాటు వందలాది మందిని పోలీసులు అరెస్టు చేసి,ఉస్మానియా యూనివర్సిటీ,కాచిగూడ,నారాయణగూడ,సుల్తాన్‌బజార్,అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్లలో బలవంతంగా నిర్బంధించినట్లు యూనియన్ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన ఆశా వర్కర్లను సి.పి.ఐ.(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,డి.జి.నర్సింహారావు,కె.రమేష్, పైళ్ళ ఆశయ్య,సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌లు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.

# నేడు ఆమనగల్లులో సుంకి రెడ్డి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేనేజర్ న్యూస్, (మార్చ్ 24) నేడు ఆమనగల్లు పట్టణంలో టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకను ఉదయం 11 గంటలకు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మంగ్లీ రాములు చెప్పారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. వేడుకలలో కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, సుంకి రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో భద్రత ప్రమాణాలను వ్యాపారులు పాటించాలి-డి.సి.పి. రాశ్మి పెరుమల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో నార్త్ జోన్ పోలీసులు,బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో కో-ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ పాల్గొని వ్యాపారులకు తగిన అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డులో సి.సి. కెమెరాలను ఏప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని,డ్రగ్స్,సైబర్ క్రైమ్,ఓపెన్ డ్రింక్‌తదితర కార్యకలాపాలు జరుగకుండా నిరంతరం భద్రత ప్రమాణాలను మార్కెట్ యార్డు సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. అవసరంవస్తే అదనంగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,మార్కెట్ యార్డులో ఏలాంటి నేరా సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,సెక్రెటరి,అసోసియేషన్ అధ్యక్షులు,అగ్రికల్చర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్,తిరుమలగిరి డివిజన్ ఏ.సి.పి.,ఇన్‌స్పెక్టర్‌తోపాటు సుమారు 200 మంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన నేరుగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 98 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలాని,జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు పవన్‌కుమార్,జి. ఆశన్న,సుబ్రమణ్యం,సి.పి.ఓ. సురేందర్, రాజేందర్, శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.